# భారతీయ జనతా పార్టీ

11, అశోక్ రోడ్, న్యూ ఢిల్లీ – 110001

## బీజెపీ ప్రధాన కార్యదర్శి, ఎం.పి., శ్రీ అనంత్ కుమార్ గారు

## మధ్యస్తు రైలు బడ్జెట్టు 2014-15 పై చేసిన పత్రికా ప్రకటన

శ్రీ మల్లిఖార్జున్ ఖర్గే గారు ప్రవేశపెట్టిన మధ్యస్తు రైలు బడ్జెట్టు ఎన్నికల సమయంలో చేసిన మోసం, లేక యుక్తి మాత్రమే. ఈ 'ఎన్నికల బడ్జెట్టులో' చేసిన ప్రతిపాదనలు చాలా స్వల్పకాలికమైనవి, ఇంకో 15 రోజుల్లో ఎన్నికల మోడల్ కోడ్ అమలులోకి వస్తుంది, ఆలోగా ఎంత అమలు చేయగలరు అనేది ప్రశ్నార్ధకమే.

ఈ మధ్యస్తు రైలు బడ్జెట్టును యు.పి.ఎ. ప్రభుత్వం యొక్క అంపకాల బడ్జెట్టుగా అబివర్ణించవచ్చు. దేశం మొత్తం క్రొద్ది నెలల్లో శ్రీ నరేంద్ర మోడీగారి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రవేశపెట్టె నిజమైన రైలు బడ్జెట్టుకోసం ఎదురు చూస్తున్నది, అది భారత రైలు వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తేనున్నది.

గత 10 యేండ్ల యు.పి.ఎ. పాలనలో రైలువ్యవస్థ కర్నాటకకు అనర్ధంగానే మిగిలింది. పరిపాలన ప్రమాణాలు ఎలా వున్నాయి అనేందుకు ప్రభుత్వం అందించే సేవలను బట్టి చెప్పవచ్చు అంటారు, ఈ మాట భారత దేశంలో రైలు ప్రయాణీకుల విషయంలో నిత్యసత్యం. కర్నాటక ప్రజలు, ఆ మాటకొస్తే మొత్తం దేశం, లోక్ సభ ఎన్నికలకోసం ఎదురుచూస్తున్నది, దానిలో చేతగాని తనాన్ని ప్రదర్శించి, ముందు చూపు లేని శ్రీ సోనియా గాంధి, డాక్టర్ సింగు, శ్రీ రాహుల్ లతో కూడిన త్రిమూర్తులను తిరస్కరించాలని వారి ఆశయం.

బీజెపీ పాలనలోని మునుపటి కర్నాటక ప్రభుత్వం రైలు ప్రాజెక్టుల నిర్మాణం కోసం రాష్ట్ర బడ్జెట్టు నుండి కేటాయింపులు చేయడం, వాటికి కావలసిన భూమిని ఉచితంగా కేటాయించడం, ప్రత్యేక సంయుక్త శాసన కమిటీని ఏర్పాటు చేసి దేశంలోని అన్నీ రాష్ట్రాలలో ఈ సంస్థకు సహాయంలో ముందు నిలిచింది. కానీ కర్నాటక, దక్షణ పడమర రైలు విభాగం క్రొత్త రైళ్ళలో గానీ, ఒక మార్గాన్ని రెండు మార్గాలు చేయడంలోగానీ, విద్యుదీకరణలోగానీ, గెజి పెంచడంలో గానీ, క్రొత్త రైలు మార్గాలను వేయడంములోగానీ, లేక ప్రయాణీకుల వసతుల్లోగానీ కర్నాటకకు తక్కువ కేటాయింపులు వచ్చాయి.

కర్నాటక, దక్షిణ పడమర రైలు విభాగం రైలు రంగంలో పెట్టిన పెట్టుబడులకు ఎంతో కాలముగా అత్యధిక లాభాలను సంతరించి పెట్టింది. అయినప్పటికీ యు.పి.ఎ. లోని ప్రతి రైలు బడ్జెట్టు ఈ విభాగానికి అతి తక్కువ కేటాయింపులను చేసింది.

కేంద్రంలో అధికారంలోకి వచ్చిన యు.పి.ఎ. ప్రభుత్వాల ఈ ఆలోచనా పరంపర వలన ఫలితాలు ఇలా ఉన్నాయి:

- యు.పి.ఎ. ప్రభుత్వం పి.పి.పి. మార్గం ద్వారా ప్రాజెక్టులను అమలు చేయలేక పోయింది. ఉదాహరణకి, కర్ణాటక ప్రభుత్వం సంయుక్త నిర్మాణ ప్రాతిపదికపై చాలా ప్రాజెక్టులను ప్రతిపాదించింది, వాటికి భూమిని, తమ తరపు పెట్టుబడిని రాష్ట్ర బడ్జెట్టునుండి కేటాయిస్తానని చెప్పింది, కానీ వాటికి రైలు సంస్థ చాలా కాలంగా నిధులు కేటాయించలేదు, అందువలన అవి ఆగిపోయాయి.
- బెంగలూరు పట్టణ రైలు సేవల ప్రాజెక్టుకు కర్నాటక ప్రభుత్వం 50% నిధులను కేటాయించేందుకు సిద్ధపడింది, అలాగే బెంగలూరు-మైసూరు మరియు బెంగలూరు-తుంకూరు రైలు ప్రాంగణాలకు, ఉన్న మార్గాన్ని రెండు మార్గాలుగా చేసేందుకు, విద్యుదీకరణ, ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థ ప్రాజెక్టులను పూర్తిగా విస్మరించారు.
- కర్నాటక భూవిస్తీర్ణంలో ఎనిమిదవరాష్ట్రం అయినప్పటికీ దానిలో రైలు మార్గ సాంద్రత, ఈశాన్య రాష్ట్రాలు, జమ్మూ-కాశ్మీరు రాష్ట్రాలను తప్పిస్తే, క్రిందనుండి నాలుగవ స్థానంలో ఉన్నది.
- ఈ బడ్జెట్టులో ప్రతిపాదించిన కాట్రాకు వారానికి ఒకసారి నడిచే రైలు తప్ప, ఇతర ముఖ్యమైన ప్రాంతాలయిన అమ్రిత్సర్, జమ్ము తావి, డెహ్రాడూన్, వారణాసి లకు ప్రత్యక్ష రైళ్ళ రాకపోకలు లేవు. బెంగాలూరు దేశంలో అతి వేగంగా పెరిగే పట్టణమయిఉండి, దాని ఐ.టి. రంగం దేశం నలుమూలల నుండి ప్రజలను ఉద్యోగాలకు ఆకర్షిస్తున్నప్పటికీ, ఇది దాని పరిస్తితి.
- కర్నాటకలోని అన్నీ నగరాల్లో రైలు స్టేషన్లు, ప్రయాణీకుల సదుపాయాలనూ విస్మరించారు, గత పదేన్లుగా ఎటువంటి అభివృద్ధీ లేదు.
- సామాన్యుడు నెలల ముందు ధ్రువీకరించిన రిజర్వేషన్ టిక్కెట్టుకు నోచుకోవడములేదు, అన్నీ ఖాళీలూ అంతకిముందే భర్తీ అయిపోతున్నాయి. ఇంటర్నెట్ అందుబాటులో లేని ప్రజలకు న్యాయం చేకూర్చే రాజకీయ సంసిద్ధత కూడా కనబడడం లేదు.

- రైళ్ళ రూపం, సదుపాయాలు, పదేండ్ల ముందేలా ఉండేనో ఇప్పుడుకూడా అలాగే ఉన్నాయి. ఇతర విభాగాల్లో, రాష్ట్రాల్లో క్రొత్తగా రూపొందించిన రైలుపెట్టెలను కేటాయిస్తే, కర్నాటక ప్రజలు ఇంకా ఆ పాతబడిన పెట్టేల్లోనే ప్రయాణించవలసి వస్తున్నది.

- ప్రయాణీకుల భద్రతను విస్మరించడం వలన ఈ విభాగంలో చాలా పెద్ద దుర్ఘటనలు సంభవించి, చాలా ప్రాణనష్టానికి దారితీసాయి. వాటిలో గత రెండేళ్లలో జరిగిన కొన్ని సంఘటనలు ఇవి:

- బెంగలూరు సిటీ – నాందేడ్ ఎక్స్‌ప్రెస్ లో 28.12.2013 నాడు అనంతపూర్ జిల్లాలో మంటలు చెలరేగాయి.
- మజాఫ్ఫర్పూర్-యశ్వంత్ పూర్ ఎక్స్‌ప్రెస్ 10.04.2013 నాడు పట్టాలు తప్పింది.
- ఇండోర్-యశ్వంత్ పూర్ ఎక్స్‌ప్రెస్ 19.12.2012 నాడు మెదక్ జిల్లాలో దుర్ఘటన పాలయ్యింది.
- హుబ్లీ –బెంగలూరు హంపీ ఎక్స్‌ప్రెస్ 22.05.2012 నాడు పెనుకొండ వద్ద గూడ్సు బండితో డీకోన్నది.

*****